# శ్రమనందలి దీవెనలు

## Blessings in Suffering

**వాక్యభాగము: 1 పేతురు 4:12-19.**

## ఉపోద్ఘాతము

ఈ వాక్యభాగములో పేతురు మనలను తిరిగి ఈ పత్రిక యొక్క ప్రారంభమునకు తీసికొని వచ్చియున్నాడు. 1 పేతురు 1:3-5లో విశ్వాసులైన క్రైస్తవుల కొరకు ఆనందక రమైన దృశ్యము వారి ముందుంచిన తరువాత, "క్రీస్తునందు" పతనమైన వ్యక్తి యొక్క నిజ జీవితమును బయలు పరచినాడు. ఆదాము, హవ్వలు మంచి చెడులను ఎరుగు జ్ఞానమును సాధించిన తరువాత మానవజాతి పతనపు ప్రారంభమును అనుభవించి నారు (ఆది. 3:16-19). వారు దేవుని నిబంధనను పాటించనందువలన, "ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింప బడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణగలదై, స్వేచ్ఛగా కాక దానిని లోబరచిన వాని మూలముగా వ్యర్థపరచబడెను" రోమా 8:20, 21. 2 పేతురు 3:10-13లో దీనిని దేవుడు ఎలా జరిగిస్తాడో పేతురు వివరించినాడు. ప్రస్తుత దేవుని పిల్లలు పాప మరణముల నుండి తమ్మును "తాము" స్వతంత్రులను చేసికొనియున్నారు అయితే మనమింకా "ఆదామునందు" ఉండుట అను స్థితి నుండి స్వతంత్రులము కాలేదు. దృశ్యము: "అవసరమును బట్టి నానావిధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దుఃఖము కలుగు చున్నది." 1 పేతురు 1:6.

క్రైస్తవ జీవితమంతా శోధనలమయమేనా? కాదు, దేవుని పిల్లల జీవితమంతా న్యాయబద్ధమైన బాధలనుండి కలుగు సంతోషమే. పేతురు క్రైస్తవుల జీవితములో మొదట సంతోషకరమైన దృశ్య మును చూపించినప్పటికి, మన దైనందిన జీవితము లలో సంతోషమునకు ముందు శ్రమలను అనుభవింప ఎదురుచూడబడుతున్నాము. తలిదండ్రులు దీనిని పిల్లలకు చూపించుటలో చురుకుగా ఉంటారు. "పరీక్ష పాసైన తరువాత సంతోషించుట కొరకు నీవు ముందు అధిక గంటలు చదువవలసినఉన్నది." వారి బడి దినములు ముగిసిన తరువాత, అదే సూత్రము మరల చెప్పబడుతుంది," నీవు డబ్బు కావాలని కోరినట్లయితే నీవు పనిచేయవలసియున్నది."

శ్రమపడుట బాధాకరమైన సంగతి. బాధను ఎవరిష్టపడతారు? మనము మన పిల్లలు బాధ పడునట్లు చేసి, మిమ్ములను ప్రేమించుట వలన అలా చేశాము అని చెబుతాము. దేవుడు మన ఆత్మలకు తండ్రి, ఆయన పదే పదే లేఖనములన్నింటిలో ఈ సంగతినే చెప్పియున్నాడు. దయచేసి హెబ్రీ 12:1-14 జాగ్రత్తగా చదవండి. ఈ లేఖనము ఈ పాఠము యొక్క సందర్భమైయున్నది. క్రైస్తవులు, ఈ లేఖనములో "పరీక్షింపబడిన విశ్వాసమును" కొనసాగించకపోయినట్లయితే, శ్రమలనందలి దీవెనల యందు విశ్వాసమును కొనసాగించుట కచ్చితముగా కష్టమవుతుంది. వారిని ఎదుర్కొను అబద్ధ బోధకులు, ఉపదేశకుల కొరకు గ్రహీతలు సిద్ధపడి ఉండునట్లు పేతురు ఈ రెండు పత్రికలను వ్రాశాడు. అబద్ధ బోధకులు, ఉపదేశకులు, "యేసును అంగీకరిం చండి" మీ శ్రమంతా పోతుందని పెద్దగా ప్రకటిస్తారు. స్వరం తక్కువగా ఉన్న కొంతమంది బోధకుల సందేశం, కేవలం బాప్తిస్మము పొంది ఆదివారం ఉదయం ఆరాధన క్రమమునకు హాజరవ్వండి. "మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" 1 పేతురు 5:8. గర్జించు సింహము బహుశ పుల్‌పిట్ వెనుక ఉండి, "మీరు కృపచేత రక్షింపబడియున్నారు" అని తన మందకు ధైర్యము చెప్పువాడు కావచ్చును. కృప క్రైస్తవులకు సమాధానమునిస్తుంది కాబట్టి మనము దేవుని మహిమలో పాలు పొందుదుమన్న నిరీక్షణ కలిగి ఆనందిచ వచ్చును (రోమా 5:1, 2). దేవుని మహిమనందలి మన విశ్వాసము "దేవుని కుమారులు శ్రమలయందు సంతోషించునట్లు" కదలిస్తుంది, ఎందుకంటె, మన సహజ అవసరత యైన మహిమ కొరకు సంతృప్తిని పొందుటకు ఇది మన తర్ఫీతు క్షేత్రము. రోమా 5:3-5 చూడండి.

## పాఠము

ఈ పాఠము కొర్కైన వాక్యభాగమునందు, తలిదండ్రులు తరచుగా తిరిగి చెప్పే అదే పల్లవిని పేతురు బోధిస్తున్నాడు; అయితే, అతడు శ్రమను సంతోషముతో కలుపు చున్నాడు. "మీరు మహానందముతో సంతోషించుడి" 1 పేతురు 1:6 తను వ్రాసిన దానిని తిరిగి చెప్పిన తరువాత, ఈ వాక్యభాగమునందలి మొదటి వచనములో అతడు; క్రీస్తు మహిమ బయలు పరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారైయున్నంతగా సంతోషించుడి" అని వ్రాసియున్నాడు (1 పేతురు 4:13). (గ్రీకు chaira- సంతోషము. ఉద్రేక కారకము కొరకు రోమా 12:15 చూడండి; apokalupsis- బయలుపరచబడు; మహానందం - agalliao).

"క్రీస్తు శరీరమునందు పాలుపొందుట," దీనికి వాడిన అదే గ్రీకు మాట నుండి పాలుపొందు, పాలి భాగస్తులు, అను మాటలు తర్జుమా చేయబడినవి. ప్రభువు రాత్రి భోజనములో రొట్టె విరచునప్పుడు ఇది జరుగుతుంది. (గ్రీకు koinoneo- 1 కొరింథీ. 10:16). క్రైస్తవులు శ్రమ పొందునప్పుడే సంతోషిస్తారు. ఇది విరుద్ధము కాదా? కాదు, నిజముగా విరుద్ధము కాదు. లౌకిక విద్యనభ్యసించు కొందరు విద్యార్థులు పరీక్షలు పాసైన తరువాత సంతోషించుటకు తరగతులు జరుగు కాలములో శ్రమనను భవిస్తారు. అయినప్పటికి, కొందరు విద్యార్థులు చదువుటకు

సంతోషిస్తారు. సంతోషకర మైన శ్రమను అనుభవించుటలో పనికలిగియుండునట్లు వారిని వారు శ్రమపరచుకొంటారు. ఒక అంశముపై పట్టు సాధించిప్పుడు వారు అధిక సంతోషం పొందుతారు. కొంతమంది పనిచేయుటకు ఇష్టపడరు, అయితే, వారు పనికి వెళ్ళినప్పుడు, "జీతం ఇచ్చే రోజు" వారు పొందిన దాని కొరకు సంతోషిస్తారు. సవాలులను ఎదుర్కొని వారి వలె మనమగుటకు, -మన పై అధికారులు కష్టపెట్టినప్పటికి క్రైస్తవులు పనిని అవకాశముగా చూడవలెను. "మేలు చేసి బాధపడునప్పుడు మీరు సహించిన యెడల అది దేవునికి హితమగును" 1 పేతురు 2:20. ఇది న్యాయ బద్ధమైన శ్రమ.

న్యాయబద్ధమైన శ్రమ ఇప్పుడు మరియు నిత్యత్వమునందు దీవెనను స్వాస్థ్య ముగా పొందుతుంది. సమస్తమును సృజించిన వాని ద్వారా నాశనమునకు లోనైయున్న ఈ లోకమునందు న్యాయబద్ధమైన శ్రమ జీవము కలది. మానవులు ఆయన నిబంధనను మీరి మంచి చెడులు ఎరుగు సామర్థ్యము పొందినందున ఆయన అలా చేసియున్నాడు. మనము మంచి చెడులు ఎరుగు సామర్థ్యము కలిగి యున్నాము. అయితే, మంచి, చెడు ఆలోచన మధ్య తేడాను గమనించుట మనము నేర్చుకొన వలెను. యేసుక్రీస్తు ద్వారా తెలియజేయబడిన దేవుని నీతిని అభ్యసించుట కొరకు క్రైస్తవులు దీనిని చేస్తారు (రోమా 1:16, 17; 6:19-23). మనము తెలిసికొను సామర్థ్యమునందు దైవత్వమువలె అయిఉన్నాము (ఆది 3:22). మన డోలాయమాన స్థితి ఏమిటంటే ఇప్పుడు మనము మన దైనందిన జీవితములో మంచి ఏదో, చెడు ఏదో వివేచించటం నేర్చుకొని అన్వయించవలెను (హెబ్రీ. 5:14; రోమా 16:19). "నేర్చుకొను, అన్వయించు" అను మాటలను గమనించండి. మనము తెలిసికొనినది చేయుటకు మంచి పని అని తెలిసినా దానిని చేయటం మనకు ఇబ్బంది (రోమా 12:21; యాకోబు 4:17). మనము చేయవలెననుకొనిన దానిని చేయుటలో తప్పి పోయినప్పుడు మనము దోషారోపణగల మనస్సాక్షి కలిగిఉంటాము (రోమా 2:15). క్రైస్తవులు "చెడ్డదాని నసహ్యించుకొని మంచిదానిని హత్తుకొనియుండుట" మనము నేర్చుకొనుచుండగా, మనము దేవునితో సమాధానము కలిగియుండునట్లు, క్రైస్తవులు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు కృపను కలిగియున్నారు (రోమా 12:9; 5:1).

నేర్చుకొనుట మూడు దశలలో సంభవిస్తుంది: మానసిక అవగాహన (ఎరుగుట), ఉద్రేకము (అనుభూతిచెందుట) మరియు ప్రవర్తన (మంచి, చెడు). దేవుని చిత్తమే మిటని క్రైస్తవులమైన మనము మన మనస్సులలో నేర్చుకొంటాము, దానిని నమ్మి మన హృదయములలో ఆయన రాజ్యమునందు విశ్వాసముంచుటకు నిర్ణయించుకొంటాము (మత్తయి 6:10). దేవుడు వాగ్దానము చేసినదానిని నెరవేర్చగల సమర్థుడని మనము విశ్వసిస్తాము; తత్ఫలితముగా, మనము "ఉత్తమమును, అనుకూల మును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొన గలము" రోమా 12:2. మనము నీతిని మన అభ్యాసముగా చేసికొంటాము; కాబట్టి యేసు నీతిమంతు డైనట్లుగా మనము నీతిమంతులముగా లెక్కించబడతాము (1 యోహాను 1:7; 3:7-10).

నేర్చుకొను ఈ మూడు దశలకు శ్రమయందలి సంతోషము అవసరమైయున్నది. మనము నమ్మినవి మనకు దేవుడిచ్చిన సహజ అవసరతల తృప్తిని కొంతస్థాయిలో ఇస్తాయి కాబట్టి మనము సంతోషిస్తాము. మన ఆహారము కొరకు భౌతిక పనిలో మనము కొంత శ్రమపడతాము ఎందుకంటె అది మన శరీర అవసరతయైన ఆహార అవసరతకు తృప్తినిస్తుంది. యేసు క్రీస్తులాగా మన హృదయములు, మనస్సులు అనుగుణముగా నడచుటకు ఆలోచించుటకు, అనుభూతిచెందుటకు మనము ఆత్మీయ పనియందు శ్రమిస్తాము (కొలొస్స. 1:27). శ్రమ నేర్చుకొనుటకు ముందు పోతుందని తలిదండ్రులు నమ్ముతారు. లోతుగా నేర్చుకొనుట; శ్రమయందు సంతోషం చునప్పుడు జీవిత గ్రహింపు (నేర్చుకొనుట) జరుగుతుంది. శ్రమలేక పోతే నేర్చుకోవడం ఉండదు మరియు ఆలోచించకపోతే నేర్చుకోవడం ఉండదు.

కొంత మందికి ఆలోచించటం బాధాకరముగా ఉంటుంది. ఇదెందుకంటే, ఒక వేళ వారు నేర్చుకొనుటకు బలవంతపెట్టబడుచుండవచ్చును. మనం మన పిల్లలను పరీక్ష పాస్ అవుటకు బలవంతముగా నేర్చుకొనునట్లు చేయుట ద్వారా శ్రమ పొందునట్లు బలవంత పెట్టవచ్చును. నిజ జీవితములో నేర్చుకోవడం ఈ విధముగా జరుగకపోవచ్చును. నిత్యజీవమును గూర్చి నేర్చు కొనునట్లుగా క్రైస్తవులు జీవమును గూర్చి నేర్చు కొంటారు. ఈ నేర్చుకోవడంనకు ఎల్లప్పుడూ శ్రమ శిక్షణాయుతమైన శ్రమ ఒక స్థాయిలో అవసరమై యున్నది. ఇది సంతోషకరమైన శ్రమ అని మనం నమ్మినట్లయితే, ఇది మన ఉన్నత అవసరతలలో ఒకటి లేక అంతకన్న ఎక్కువవాటి తృప్తి కొరకు మనకు నిరీక్షణనిస్తుంది. యేసు పునరుత్థానము ద్వారా మన స్వాస్థ్యము కొరకు జీవముతో కూడిన నిరీక్షణ కలిగియుండుటకు క్రైస్తవులు తిరిగి జన్మించియున్నారు (1 పేతురు 1:3). కాలంతమందు యేసు ప్రత్యక్షమయినప్పుడు మన నిరీక్షణ తృప్తిపరచబడుతుంది. మన విశ్వాసము యోగ్యమైనదిగా రూపించబడినట్లయితే, "మీకు మెప్పును, మహిమయు, ఘనతయు కలుగుటకు కారణమగును" 1 పేతురు 1:7.

గ్రహీతలకు ఈ విషయములన్నియు తెలిసియుండి వాటియందు స్థిరముగా స్థాపింపబడి యున్నప్పుడు ఈ అంశములపై పేతురు ఇంత సమయం గడుపుట ఎందుకు? (2 పేతురు 1:12 చూడు). సాతాను మరియు వాని అబద్ధబోధకులు, ఉపదేశకులు చేయబోవు దాడి నిమిత్తము పేతురు వారిని సిద్ధపరుస్తున్నాడు. ఈ పాఠము నందలి చారిత్రక సందర్భము కొరకు గత పాఠము యొక్క ఉపోద్ఘాతమును దయచేసి పునఃపరిశీలన చేయండి. పేతురు తన అలంకారిక ప్రశ్నను సరించి వెంటనే ఈ పాఠము యొక్క శీర్షికను పరిచయం చేసియున్నాడు. "మీరు మంచి విషయము

లలో ఆసక్తిగలవారైతే, మీకు హానిచేయువాడెవడు? మీరొక వేళ నీతినిమిత్తము శ్రమపడినను మీరు ధన్యులే; వారి బెదిరింపునకు భయపడకుడి, కలవరపడకుడి" 1 పేతురు 3:13, 14.

హెబ్రీ. 12:1-14 సందర్భమునందు మనము 1 పేతురు 4:12-19 వాక్య భాగమును చదువు దము. హెబ్రీ వాక్యభాగము, 11వ అధ్యాయములో హేబెలు నుండి క్రీస్తు వరకు ఉన్న విశ్వాస వీరులను గుర్తించు భాగమును అనుసరించి ఉన్నది. క్రైస్తవులు ఈ ప్రజలతో తమ్మును తాము గుర్తించుకొనవలెను. హెబ్రీ క్రైస్తవులు మొదట వెలిగింప బడినప్పుడు సంతోషముగా శ్రమనను నభవించినారు (హెబ్రీ. 10:32-34). అయినప్ప టికీ, వారు హెబ్రీ పత్రిక పొందే సమయమునకు బహుమానమునందలి విశ్వాసమును కోల్పోయారు, లేక కోల్పోతూ ఉన్నారు (హెబ్రీ. 10:35-39). హెబ్రీ. 12:1-14 చదువుటకు ఇది చారిత్రక సందర్భము. ఈ పాఠము కొరకు క్రింది లేఖన భాగములను దయచేసి చదవండి మరియు హెబ్రీ. 12:1-14 యొక్క ఆత్మీయ సందర్భములో వ్యాఖ్యానములను ఆలోచించుము.

4:12 క్రైస్తవులు శ్రమను "ఏదో ఒక వింతగా" అనుకొనకూడదు. మనము "మనరక్షణలో ఎదుగవలసిన" అవసరమున్నదని అర్థముచేసికొనవలెను (1 పేతురు 2:2).

4:13 ఈ పాఠము యొక్క మొదటి రెండు పరిచ్ఛేదములలో (paragraphs) ఈ లేఖనములోని వ్యాఖ్యలను దయచేసి పునఃపరిశీలించుము.

4:14 క్రైస్తవులు నేర్చుకొని యేసుక్రీస్తు యొక్క శీలము మరియు వ్యక్తిత్వము లోనికి ఎదుగుతారు. ఆయన శ్రమలలో పాలిభాగస్తులమవుట ద్వారా మనము దీనిని చేస్తాము. ఎందుకంటె భూమి మీద ఉండగా ఆయన అనుభవించిన శ్రమలే మనము అనుభవిస్తాము (హెబ్రీ. 5:7-10). యేసు దేవుని రాజ్యమును బోధిస్తూ ఉండగా ఆయన పరిసయ్యులు మరియు ఇతరుల నుండి అవమానములను అనుభవించినాడు. క్రైస్తవులమయిన మనము అదే రాజ్యమును గూర్చి మన వ్యక్తిగత మరియు బహిరంగ సువార్త ప్రకటనలో ప్రకటించినప్పుడు అవే శ్రమలలో పాలివారమవుతాము.

4:15 **న్యాయబద్ధమైన** శ్రమ విలువ కలిగి ఉన్నది. ఇది ఇప్పుడు మన ఆత్మీయ ఎదుగుదలకు, తీర్పు దినమున మన బహుమానమైన స్వాస్థ్యము పొందుటకు విలువైనది. లోకములోని అధిక సంఖ్యాకుల యొక్క శ్రమ వారి ఇష్టపూర్వకమైన పాపమును బట్టి వారు పొందుచున్నదే. ఒక వ్యక్తి పొందు శ్రమ న్యాయబద్ధమైనది కాక తన యొక్క పాప ఫలితముగా పొందునదే; అయితే, వారు క్రైస్తవులై, వారి పాపము నుండి మారుమనస్సు పొంది, పాప క్షమాపణ కొరకు దేవుని అడిగి నట్లయితే, వారి పాప ఫలితమైన శ్రమ న్యాయబద్ధమైన శ్రమ కావచ్చును.

4:16 ఆదివారము ఉదయము వాతావరణ నియంత్రణ (A.C) గల భవనములలో కూడుకొని సంఘముతో కలసి దేవుని ఆరాధించుట అద్భుతమైన అనుభవము. ఈ ఆరాధన "సజీవ యాగమైన" ఆరాధన విధానము కాదు. శ్రమతో సంతోషించుట కోల్పోతున్నాము; కాబట్టి, నేర్చుకొనుట మరియు అభివృద్ధిచెందు అభ్యా సము పరిమితమైనది. కొన్ని దేశములలోని క్రైస్తవులు ఈ విలాసవంతమైన స్వాతంత్ర్యమును అనుభవించుటలేదు. నిరంతరముగా మన శరీరములను సజీవ యాగముగా అర్పించు ఆరాధనకు "సంఘము కూడుకొనుటలేదు." ఈ విధమైన ఆరాధనకు సంతోషభరితమైన శ్రమ అవసరము (రోమా 12:1, 2). ఈ విధముగా విశ్వాసులైన క్రైస్తవులు కృప చేత మనము పొందిన గుర్తింపులోనికి ఎదుగుతాము (1 పేతురు 2:9, 10). రెండవ భాగము ఆరవ పాఠమును దయచేసి మరల చదవండి.

4:17 యేసు సువార్తీకరణలో కలువని క్రైస్తవులు తప్పిపోయిన ప్రజలు, ఒకప్పుడు మనము, యేసు మన కొరకు సిలువపై పొందిన శ్రమలను గుర్తించకుండ ఉన్నాము. క్రైస్తవులుగా ఉండుటకు సిగ్గుపడు క్రైస్తవులు లూకా 9:23-26ను జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. తప్పిపోయిన మన స్నేహితులతో మన నిరీక్షణను పంచుకొనలేనంతగా యేసును గూర్చి ఇప్పుడు మనము సిగ్గుపడి నట్లయితే, తీర్పు దినమున ఆయన మనలను గూర్చి సిగ్గుపడు నట్లుగా మనము ఎదురుచూస్తాము. మనము యేసును తప్పక నమ్ముదాము.

4:18 ఈ లేఖనము అలంకారిక ప్రశ్నలు కలిగి ఉన్నది. గ్రహీతలకు జవాబు తెలుసు. జవాబు తీర్పు దినమును గూర్చి అన్ని లేఖనములలో కనుగొనబడుతుంది. "యేసు ఉపమానములు" అను శీర్షికగల నా పుస్తకము నాలుగవ భాగమును చూడుము. ఇప్పుడు గొర్రెగా ఉన్నవారు ఆ దినమున గొర్రెగానే ఉంటారు. ఇప్పుడు మేకగా ఉన్నవారు అప్పుడు మేకగానే ఉంటారు (మత్తయి 25:31-46). మనము పాప మరణముల నుండి కృపచేత రక్షింపబడియున్నాము కనుక మనము "మేలు చేయుటయందు" అభివృద్ధి చెందవలెను (ఎఫెసీ. 1:10). పాప మరణముల నుండి మన క్రియలు మనలను రక్షించవు (ఎఫెసీ. 2:6-9). క్రైస్తవుల క్రియలు మన అలవాట్ల వలన పుట్టినవి. మన అలవాట్లు యేసు మత్తయి 7:24లో మాట్లాడినట్లుగా ఉన్నవి. మన అభ్యాసములు, యేసు క్రీస్తు ద్వారా బోధింపబడిన జీవనియమముల యొక్క బోధనుండి ప్రవహిస్తాయి.

జీవ నియమములు దేవుని పిల్లల యొక్క వ్యక్తిత్వము మరియు శీలము యొక్క ఎదుగుదలను వివరిస్తాయి. సంతోషకరమైన దేవుని కుమారునిగా యేసు ఎవరిని వివరించినాడో దానిని మన మనస్సుల యందు మనము నేర్చుకొంటాము (మత్తయి 5:3-10). అయినప్పటికి, మన గుర్తింపైన "మనము"గా మన ఉద్రేక వైఖరులను మనము అభివృద్ధిపరచుకొనుటకు, వాటిని మనం మన

అభ్యాసముగా చేసికొనవలెను. ఇది యేసు క్రీస్తు యొక్క స్వరూపములోనికి మార్పుచెందు క్రమము. శ్రమయందు సంతోషించుట ద్వారా ఇది జరుగుతుంది. ఆదామునందుండగా యేసు చేసిన శ్రమ పడు ప్రణాళికనందు మనము పాలుపొందుదము. "క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగు జాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరియుంచి పోయెను" 1 పేతురు 2:21. తీర్పు దినమున మన బహుమానములు కృపచేత ఇవ్వబడతాయి (1 పేతురు 1:13). దేవుని యొద్ద నుండి వచ్చిన మన ఆత్మలు, మన అంతరంగ పురుషులు, "మనము" మన సహజ అవసరతల కొరకు కలిగి ఉండిన మన నిరీక్షణ, మనము మన స్వాస్థ్యము పొందినప్పుడు శాశ్వతముగా మరియు సంపూర్ణముగా తృప్తి పరచబడతాయి.

ఎవరు గొఱ్ఱె, ఎవరు మేక అను తీర్మానము ఇప్పుడు దేవుని చేత చేయబడుతుంది (1 పేతురు 1:17). మన ప్రభువు ఈ నిర్ణయము చేయుటకు ప్రామాణికము మన క్రియలే (యోహాను 5:28, 29; 2 కొరింథీ. 5:10). అయినప్పటికి, విశ్వాసులైన క్రైస్తవులు బహుమానముగా పొందు కృప దేవుని రాజ్యమును మరియు దానిలోని నిత్య జీవమును స్వతంత్రించుకొనుట. తిరిగి జన్మించిన సంఘ సభ్యులందరి యొక్క తీర్పు ఇది.

"దేవుని సువార్తకు విధేయత చూపని వారిని గూర్చి:" "సజీవులకును మృతుల కును తీర్పు తీర్చుటకు సిద్ధముగా ఉన్న వానికి వారుత్తరవాదులైయున్నారు" 1 పేతురు 4:5. "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్ని గుండములో పడవేయబడును" ప్రకటన 20:15. "నరకమున వారి పురుగు చావదు; అగ్ని ఆరదు" మార్కు 9:48.

> *కాబట్టి దేవుని చిత్త ప్రకారము బాధపడువారు సత్ప్రవర్తన గలవారై, నమ్మకమైన సృష్టి కర్తకు తమ ఆత్మలను అప్పగించుకొనవలెను* — *1 పేతురు 4:19*

> *క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించు కొనుడి. శరీరవిషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలము... పాపముతో జోలి యిక నేమియు లేక యుండును.* — *1 పేతురు 4:1, 2*

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. నాశనకరమగు మరియు ముందుకు సాగు హృదయము యొక్క లోకమునందలి సమస్యలు, బైబిలులోని మొదటి మూడు అధ్యాయములు అర్థము చేసికొన వలెనని చెప్పుచున్న దానిని ఎందుకు వివరించవలెను? క్రైస్తవులు శ్రమపడవలసిన అవసరం ఉన్నది అను దాని వివరణ, బైబిలులోని మొదటి మూడు అధ్యాయము లను అర్థము చేసికొనవలెనని ఎందుకు చెప్పుచున్నది?
2. శ్రమ పొందుచుండగా సంతోషముగా ఉండుటను గూర్చి పేతురు ఆజ్ఞలతో క్రైస్తవులు ఎలా అంగీకరిస్తారో దయచేసి వివరించుము? బడి పిల్లలు అవే ఆజ్ఞలు తరచూ ఏ అర్థములో వింటారు? మనము "ఆదామునందు, క్రీస్తునందు" ఉండుట వలన మన శ్రమానుభవములో క్రైస్తవులు నేర్చుకొనుటకు ప్రయత్నించు ముఖ్య విషయములేవి? క్రైస్తవులకు ఆలోచించుట అవసరమైన భాగమెందుకయింది? వారి ఆత్మీయ జీవితముల కొరకు ఇతరులు వారి పక్షముగా ఆలో చించుటకు కోరుకొను క్రైస్తవులకు ఏమి జరుగుతుంది?
3. శ్రమల గూర్చి అయిష్టత చూపు ప్రజల యొక్క పరిస్థితేమి? ఒక వేళ దీర్ఘకాలమైన ప్పటికి శ్రమ అంగీకరించతగినది, అని మన మెప్పుడు ఇష్టపడము? క్రీస్తు శ్రమలో పాలివారమగుట అను ఆలోచన శ్రమను అధికముగా అంగీకరించ తగినదిగా ఎలా చేస్తుంది?
4. ఇతరవిధమగు ముఖ్యముగా కనబడు శ్రమ నుండి న్యాయబద్ధమైన శ్రమ ఎలా వ్యత్యాస మైనది?
5. ప్రస్తుత మన ప్రవర్తనపై మనము మేకగానో, గొఱ్ఱెగానో వర్గీకరింపబడుటను గూర్చి క్రైస్తవుల వ్యక్తిగత తీర్పు ఆధారపడినప్పటికి, తీర్పు దినమున విశ్వాసులైన క్రైస్తవులు కృప చేత నిజమైన బహుమానములు ఎలా పొందుతారో వివరించుము.